




# నవభూమి హైదరాబాద్

20 ఆగస్టు,2025 బుధవారం|పేజీలు:12

www.epaper.navabhoomi.in


తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా

# గణేష్ ఉత్సవాలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్ట్ 19 :** హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల గణేష్ ఉత్సవాలు -2025 ఏర్పాట్ల పై ఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ దయానంద్, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్న గణేష్ ఉత్సవాలు% 25 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతున్నారు. భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే రోడ్డు సేఫ్టీ కార్యక్రమం ద్వారా నగరంలో రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు. అదనపు నిధులతో దెబ్బతిన్న రోడ్లకు నార్మల్ కండిషన్ కు తెస్తున్నట్లు తెలిపారు. ఎండోమెంట్, సాంస్కృతిక శాఖలు ఉత్సవ ప్రాధాన్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గణేష్ ఉత్సవాలలో శాఖలు తమకు ఇచ్చిన భక్తి భావంతో బాధ్యతను నిక్కచ్చిగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది అందరి పండుగ. హైదరాబాద్ లో జరిగే బిగ్గెస్ట్ ఫెస్టివల్. అన్ని ప్రభుత్వ శాఖలు, ఉత్సవ సమితి ,ప్రజలు పరస్పర సహకారంతో సక్సెస్ చేద్దామని మంత్రి అన్నారు.

**జీహెచ్ఎంసీది కీ రోల్:మేయర్**

మేయర్ గద్వాల విజయలక్ష్మీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో జీహెచ్ఎంసీది అతిపెద్ద బాధ్యత




అని అన్నారు. వేడుకల్లో జీహెచ్ఎంసీ చేస్తున్న ఏర్పాట్ల పై కమిషనర్ సమావేశంలో సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. లోటుపాట్లు సమీక్షించుకుంటూ గత సంవత్సరం కంటే వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఉత్సవ సమితి సభ్యులు లిఖిత పూర్వకంగా తనకు గాని, కమిషనర్ కు గానీ తెలిజేస్తే ...వాటిని పరిష్కరిస్తామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున నిర్వాహకులు, ప్రజలు, యంత్రాగం అప్రమత్తంగా ఉంటూ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సేఫ్ గా జరుపుకుందామని అన్నారు.

డీజీపి డా జితేందర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, సహకారంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా సిబ్బందిని డ్యూటీ కి ఉపయోగిస్తామని చెప్పారు.అన్ని ప్రభుత్వ శాఖలు ఎలాంటి గ్యాప్ లేకుండా సమన్వయం చేసుకుంటే వేడుకలు బాగా జరుగుతాయన్నారు. వర్షం పడుతున్నందున ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపి సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ...లి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగే గణేష్ ఉత్సవాలలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషిస్తుందనీ చెప్పారు. జీహెచ్ఎంసీ అన్ని విభాగాలు, ఇతర శాఖలతో సమన్వయంతో పౌరుల సౌకర్యం, భద్రత దృష్ట్యా నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఊరేగింపు జరిగే ప్రధాన మార్గాలు , జాతీయ రహదారుల్లో గుంతలు పూడ్చడం ,రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటుశుభ్రతా చర్యలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, కృత్రిమ పాండ్ ల నిర్మాణం వంటి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ బృందాలు హుస్సేన్‌సాగర్‌తో పాటు ప్రధాన చెరువులు, నిమజ్జన స్థలాల్లో క్రేన్లు, పరికరాలను సిద్ధం చేస్తున్నాయన్నారు. నగర ప్రజలకు 2 లక్షల ఎకో ఫ్రెండ్లీ గణేష్ ల ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వేడుకల్లో బడ్జెట్, మౌలిక సదుపాయాల సహకారం అందిస్తున్నామని కమిషనర్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

మిగతా... 2

# భవిష్యత్ అంతా ఉద్యాన పంటలదే

- రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తున్నాయి - మంత్రి తుమ్మల
- హార్టికల్చర్ విద్యార్థులు ప్రావిణ్యాన్ని పెంచుకుంటే సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి - మంత్రి తుమ్మల
- యూనివర్సిటీ వైస్ చాన్సలర్, అధ్యాపక సిబ్బందిని విద్యార్థులను ఫీల్డ్, పంటపొలాల్లో ఎక్కువ పర్యటించేటట్టు చేయాలి - మంత్రి తుమ్మల



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును ఈ రోజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించడం జరిగింది. భారతదేశం లోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పోలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటుగా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. భవిష్యత్తు అంతా హార్టికల్చర్ దే అని నేను భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడానికి ఉద్యానపంటలు ఒక గ్రోత్ ఇంజన్ గా నిలుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. హార్టికల్చర్ శాస్త్రవేత్తలు, రైతులు హార్టికల్చర్ పంటలు సాగుచేయడానికి అవసరమైన పరిశోధనలను విస్తృతం చేసి, సూచనలు సలహాలు అందించాలని మంత్రి పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధన, సాంకేతిక పరిజానం, ఆధునిక బోధన విషయాలలో పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , వైస్ చాన్స్ లర్ రాజిరెడ్డి , వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు , వ్యవసాయ కమిషన్ సభ్యులు మరియు యూనివర్సిటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

త్వరలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ

## మైనారిటీ మోర్చా అధ్యక్షుడి ఎంపిక

రేసులో కాలేషా

7



## మా ఇల్లును బలవంతంగా మార్టిగేజ్ చేసుకున్న మర్వాడిలపై చర్యలను తీసుకోండి

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు బాధితులు యాదగిరి,స్వరూపల విన్నపం



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** బలవంతంగా నా ఇల్లును మార్టిగెజ్ చెసుకొని 50 లక్షలకు అమ్మి వెసి మా కుటుంబాన్ని రొడ్డు పాలు చేసిన మర్వాడి ల పై చర్యలు తీసుకొవాలని నగరంలో ని జవహర్ నగర్ దమ్మాయిగూడకు చెందిన దళిత దంపతులు యాదగిరి,స్వరూప లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య,కమిషన్ సభ్యులు కె.లక్ష్మీ నారయణలకు విన్నవించారు.మంగళవారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో బాధితులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ ఉద్యోగి నైన నాకు అప్పు అవసరం లేదని చెప్పిన మర్వాడి వ్యాపారి రామ్ దెవ్ బాటియా తన రౌడిలను నా ఇంటికి పంపి ఇంటి కాగితాలను బలవంతంగా తీసుకొని పొయి మార్డిగెజ్ చెయించి 50 లక్షలకు నా ఇల్లు ను అమ్ముకున్నారని బాదితుడు యాదగిరి అవెదన వ్యక్తం చేశారు. మర్వాడి ల పై జవహర్‌నగర్ పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చెసి పొలీసులు చెతులు దులుపుకున్నారని వివరించారు. ఇందుకు స్పందించి న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రాచకొండ పోలీస్ కమిషనర్ కు పొన్ చెసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి, లుకాస్, సందీప్,భాస్కర్ పరామర్శించారు. మంగళవారం రామంతాపూర్ శారదా నగర్‌లోని శ్రీకాంత్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి గారిని ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్ని వేళలా నేను సైతం మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు

### జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ దర్శకుడు సుకుమార్ దంపతులు, నిర్మాత యలమంచిలి రవి శంకర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** "గాంధీ తాత చెట్టు" సినిమాకు ఉత్తమ బాల నటిగా జాతీయ అవార్డు పొందిన సుకుమార్ కూతురు సుకృతి. ఈ సందర్భంగా సుకుమార్ కూతురు సుకృతిని సన్మానించి అభినందించిన సీఎం



## ఓయూ డాక్టరేట్ పొందిన స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవికి పలువురి అభినందనలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** తెలంగాణ ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ బాటనీ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సేకరించిన జిమ్నీమా సిల్వెస్ట్రే లోని ఫైటోకెమికల్ సమ్మేళనాల పెరుగుదలలో ట్రైకోడెర్మా ప్రభావిత్వంపై అధ్యయనాలు అన్న అంశంపై ఆమె పరిశోధనా పత్రానికి యూనివర్సిటీ డాక్టర్ రేట్ తో సత్కరించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సర్ జిష్ణు దేవా శర్మ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం కుమార్ ల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ పట్టా ప్రధానం జరిగింది

అభినందించిన క్రీడామంత్రి- క్రీడలు యువజన సేవల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి , డాక్టర్ సోనిబాలా దేవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణ





రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఉద్యోగులు సిబ్బంది కోర్సులు అధికారులు డాక్టర్ సోనిబాలా దేవి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

## తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు

**(1 వ పేజీ తరువాయి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు గణేష్ మండపాలకు గత సంవత్సరం లాగే ఉచిత విద్యుత్ అందిస్తామని టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు."గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను ఆవిష్కరించిన మంత్రి గణేష్ ఉత్సవాలలో ప్రభుత్వ శాఖలు, విభాగాల మధ్య సమన్వయం, సహకారం, సమాచారం పెంపొందించే ఉద్దేశ్యంతో జిహెచ్ఎంసి ప్రత్యేకంగా రూపొందించిన గణేష్ నిమజ్జన కార్యాచరణ" గైడ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ , డీజీపీ, కమిషనర్ లు సమావేశంలో ఆవిష్కరించారు. జోన్ లు, సర్కిల్ ల వారిగా శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణ, బాధ్యుల మొబైల్ నెంబర్ లు, గణేష్ యాక్షన్ టీం వివరాలు ఇందులో పొందుపరిచారు. సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చక్కగా వివరించినందుకు ఉత్సవ సమితి సభ్యులు జీహెచ్ఎంసీని.అభినందించారు. సమావేశంలో ఎన్విరాన్ మెంట్ , అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, అదనపు డీజీపీ మహేశ్ భగవత్, అగ్నిమాపక డీజీ నాగి రెడ్డి , హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్,హైదరాబాద్ సిపి సి వి ఆనంద్, రాచకొండ సీపీ సుధీర్ బాబు , సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రంగారెడ్డి నారాయణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్



మను చౌదరి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, భాషా సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ బి జగన్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, సమాచార వాటర్ వర్క్స్, రెవెన్యూ, ఆర్ అండ్ బి , ట్రాన్స్పోర్ట్ , ఆర్టీసీ , అగ్నిమాపక, సమాచార శాఖ, రైల్వే , మెట్రో , భాషా సంస్కృతిక శాఖ,నీటి పారుదల, కాలుష్య నియంత్రణ , వైద్య ఆరోగ్య శాఖ ,ప్రోటోకాల్, ఎండోమెంట్, భాగ్యనగర్, ఖైరతాబాద్, బాలానగర్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొన్నారు

## 24న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- సమావేశాన్ని విజయవంతం చేయాలి
- శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతల పిలుపు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 19:** శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఆగస్టు 24వ తేదీ ఉదయం 10 గంటలకు మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్‌లో జరిగే ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మియాపూర్ ఇంద్రారెడ్డి అల్విన్ కాలనీ క్రాస్ రోడ్ వద్ద గల అతిథి బ్యాంకెట్ హాల్‌లో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, తదితర



నాయకులు మాట్లాడుతూ కార్యకర్తల త్యాగం, కృషి, అంకితభావమే పార్టీకి బలం అని పేర్కొన్నారు. ఈ సమ్మేళనం ద్వారా పార్టీ భవిష్యత్తుపై స్పష్టత ఏర్పడుతుందని, కార్యకర్తలకు నైతిక బలాన్ని ఇస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఒక వేదిక కానుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి కార్యకర్త ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు, పురుషోత్తం యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పార్నంది శ్రీకాంత్, రవీందర్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, అంజమ్మ, రాగం జంగయ్య యాదవ్, జమీర్, దీప్తిశ్రీ బెజుగామ రాజు, నియోజకవర్గ, డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురం డివిజన్లో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా వెంకటాపురం 135 డివిజన్ పరిధిలో వరద మంపు ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ పరిశీలించారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, సాయిదత్త కాలనీ, మారుతీ నగర్, బూదేవినగర్ కాలనీ లు వరద ముంపుకు గురి కాకుండా చూడాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరగా ఎమ్మెల్యే సూచన మేరకు సూపర్డెంట్ ఇంజనీర్ చిన్నా రెడ్డి పర్యాటించారు. కార్యక్రమం లో డి ఇ ఇ ప్రశాంతి,ఏ ఇ అరుణ్,కాలనీ వాసులు వసుమతి అరుణ్, అనిల్ కిషోర్ గౌడ్ ,విజయ్ , శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల వేతనం పెంచడంతోపాటు సౌకర్యాలు కల్పించాలని ధర్నా






**అల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 19:** ఆశ వర్కర్ల కు కేంద్ర ప్రభుత్వం 26,000 స్థిరమైన కనీస వేతనం నిర్ణయం చేయాలని వేతనముతో కూడిన ప్రసూతి క్యాజువల్ మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు ఓల్డ్ ఆల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. అన్ని పీహెచ్సీ యూపీ హెచ్ సి జిల్లా రాష్ట్ర ఆస్పత్రిలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని మూడవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తగిన సౌకర్యాలు కల్పించాలని ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు దాదాపు 60 మంది కలిసి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శోభా రాణి మరియు స్థానిక డాక్టర్ శ్వేత కు వినతి పత్రం సమర్పించారు

# తెలంగాణ మూఢ నమ్మకాల నిర్మూలన చట్ట సాధన కోసం చర్చ వేదికకు అందరికీ ఆహ్వానం

**అంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19 :** మతోన్మాదుల చేతుల్లో హత్యకు గురైన వైజ్ఞానిక యోధుడు, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషిచేసిన డాక్టర్ నరేంద్ర దభోల్కర్ వర్ధంతి ఆగస్టు 20.ఆ రోజును వైజ్ఞానిక, హేతువాద, మానవవాద సంస్థలు దేశవ్యాప్తంగా "జాతీయ వైజ్ఞానిక దృక్పధ దినోత్సవం" గా జరుపు కుంటున్నాయి. ఆగస్టు 20వ తేదీ మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి వివిధ రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలతో ఒక చర్చా వేదికను హైదరాబాదులో నిర్వహిస్తున్నది. మూఢనమ్మకాలు మానవాళికి ఎంత ప్రమాదకరమో అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలు మూఢనమ్మకాల నిర్మూలన చట్టాలు చేశాయి. తెలంగాణలో కూడా ఈ చట్టం రావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ మూఢనమ్మకాల నిర్మూలన చట్టం రావాలని కోరుకునే ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం. ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మూఢనమ్మకాల నిర్మూలన చట్టం కావాలనే డిమాండ్ కు మద్దతు తెలపాలని విజ్ఞప్తి కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శాసనమండలి సభ్యులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతుండగా కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ప్రొఫెసర్ రియాజుద్దీన్, చైర్మన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, తెలంగాణ వెంకటయ్య, ప్రో కోదండరాం, ఎ.ఎల్.సి., అధ్యక్షులు, తెలంగాణ జనసమితి, కన్నె ప్రభాకర్, మాజీ ఎం.ఈ. బి.ఆర్.ఎస్. నాయకులు, జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి సి.సి.ఎం. రాష్ట్ర కమిటీ సదానందం, సి.పి.ఐ.ఎం.ఎల్. మాస్ లైన్, సిసిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి ఝాన్సీ, జి లుకర శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు, వి.సి.కె. పార్టీ, బహుజన ముక్తి పార్టీ భాష్యం నాయక్‌తోపాటు అనేకమంది పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు




# అల్వాల్‌లో మాన్సూన్ ప్రత్యేక టీం వ్యవస్థను ప్రారంభించిన మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** వర్షాల సమయంలో త్వరిత చర్య తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం చొరవతో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ద్వారా మాన్సూన్ సేఫ్టీ టీమ్ వాహనాలను ప్రారంభించామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు. మంగళవారం మచ్చ బొల్లారం వాటర్ ట్యాంక్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ బృందాలు డ్రైనేజీ లైన్ శుభ్రపరచడం మరియు అత్యవసర పునరుద్ధరణపై దృష్టి సారిస్తాయి, సకాలంలో స్పందించడం మరియు మెరుగైన ప్రజా భద్రతను నిర్ధారిస్తాయని ఆయన వివరించారు.మాచబొల్లారం నివాసితులు గత 4%-%5 నెలలుగా సర్వేశ్వర్ గుట్ట వద్ద వాల్వ్ లీకేజీ కారణంగా బాధపడుతున్నారని స్థానికులు చెప్పడంతో ఈ సమస్యను సంబంధిత అధికారులతో చర్చించామని వివరించారు. అధికారులతో చర్చల తర్వాత, తక్షణ చర్యను తీసుకోవాలని అభ్యర్థించామని చెప్పారు. సమస్యను పరిష్కరించడానికి మరియు నివాసితులకు ఉపశమనం అందించడానికి 3-4 రోజుల్లో కొత్త వాల్వ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు హామీ ఇచ్చారని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు



# జేఎన్టీయూహెచ్‌లో ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0

■ 115కి పైగా వినూత్న స్టార్టప్స్ ప్రతిపాదనలు సమర్పించిన విద్యార్థులు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** జేఎన్టీయూ హైదరాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఆంత్రప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0 ఆలోచనల మూల్యాంకన కార్యక్రమం మంగళవారం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, స్టార్టప్స్ సమర్పించిన 115కిపైగా వినూత్న ప్రతిపాదనలను అకాడెమియా, పరిశ్రమ, వ్యాపార రంగ నిపుణులు పరిశీలించారు. ప్రతిపాదనలను నూతనత, సాంకేతికత, ఆర్థిక, వ్యాపార సాధ్యత, ఎంఎస్ఎంఈ రంగంపై ప్రభావం వంటి అంశాలపై మదింపు చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి, ఈఈఈ విభాగ ప్రొఫెసర్ అండ్ ఈడీసీ కోఆర్డినేటర్ డా. కె. నాగ సుజాత, విభాగాధిపతి డా. కె.హెచ్. ఫణిశ్రీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూల్యాంకన కమిటీలో పరిశ్రమ, అకాడెమియా, స్టార్టప్ రంగాలకు చెందిన నిపుణులు డా. శరత్ చంద్ర రెడ్డి అదురి, డా. చంద్రశేఖర్ నిజాంకరి, ఎ. శ్రీనివాసరావు, డా. శ్రీకాంత్ పరిష్కిబండ్ల, అశ్విన్‌కుమార్ తిరుక్కోవలూరి, ఎస్. మౌనిక, డా. ఎం. చక్రవర్తి తదితరులు ఉన్నారు. మూల్యాంకనంలో తక్కువ కార్బన్ ఉద్గార పరిష్కారాలు, సైబర్ డిఫెన్స్ టెక్నాలజీలు, ఇండస్ట్రీ 4.0, 5.0 ఆవిష్కరణలు, తీరప్రాంతాలు, కొండప్రాంతాల వ్యాపారాభివృద్ధి ఆలోచనలు, స్మార్ట్ సప్లై చైన్స్ వంటి అంశాలు ప్రధానంగా ప్రాధాన్యం పొందాయి.

సమర్పించిన ప్రతిపాదనల్లో 40 ఆలోచనలు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. వీటికి ఇంక్యుబేషన్‌తో పాటు గరిష్టంగా రూ.15 లక్షల వరకు గ్రాంట్ మద్దతు లభించనుంది. ఈ హ్యాకథాన్, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఇన్నోవేటివ్ స్కీమ్ లక్ష్యాలకు అనుగుణంగా నిలిచి, వ్యవసాయోద్ధమం, ఆవిష్కరణలను ప్రోత్సహించే వేదికగా మారింది.

# బటన్ కూడా మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19 :** బట్టన్ కూడా బొల్లారం లోని ఆది మైసమ్మ ఆలయం పునర్ నిర్మించి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు తదనంతరం ఓడి బియ్యం అన్న ప్రసాద వితరణ గావించారు ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి ,శంకర్ యాదవ్ పుట్నాలకృష్ణ, పాండురంగ రావు మురళి, విజయ్ కృష్ణ ,కృష్ణారావు, అనిల్ రెడ్డి ,జైపాల్ రెడ్డి,

# మచ్చ బొల్లారం డివిజన్‌ను అన్ని మౌలిక వసతులు కల్పించడమే ముఖ్య ఉద్దేశం

**కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎంక్లేవ్ శివంబావి దగ్గర మంచినీటి పైప్ లైన్ పనులకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన డివిజన్ ను ఆదర్శమైన అన్ని మౌలిక వసతులను కల్పించుట తన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఎన్నో పనులు తన హయాంలో జరుగుతున్నాయని ప్రజల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు డేవిడ్ రాంచందర్ నరసింహ గంగాధర్ లావణ్య జగన్మోహన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి లడ్డు శ్రీశైలం యాదవ్ కొండల్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ దేవేందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రాంపల్లి డబల్ బెడ్ రూమ్ నిరుద్యోగ యువత కోసమే జాబ్‌మేళా

- డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం. రాధికా





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19** రాంపల్లి డబల్ బెడ్ రూమ్స్ నందు నివసిస్తున్న నిరుద్యోగ యువత కోసమే ఈ జాబ్ మేళా అని డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎం. రాధికా అన్నారు. రాంపల్లి డబల్ బెడ్ రూమ్ నందు మంగళవారం నాడు ఆర్ఆర్ఆర్ టీమ్ అభ్యర్థన మేరకు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది ఈ మేళాలో సుమారు 20 కంపెనీలు పాల్గొని యువత వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ మేళాలో సుమారు 300 మంది మహిళలు యువకులు పాల్గొని దరఖాస్తు చేసుకోవడం జరిగినది కొంతమందికి అక్కడే అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాధిక మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. దాని కోసమే నిరుద్యోగ యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. . డబల్ బెడ్ రూమ్ వాసులకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందు కు సాగుతున్నట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహ ణకు యువతులు పెద్దఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

- ఆగస్టు 23 నుండి 31 వరకు 9 రోజుల పాటు వేడుకలు
- రోజుకొక వినూత్న కార్యక్రమం
- క్రీడా వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :**దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఘనంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతుందని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలపోస్టర్ ను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం కూడా నిర్వహించినంత ఉత్సాహభరితంగా దాదాపు తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు. ఆగష్టు 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు హైదరాబాద్ నగరం లోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణాలతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని తెలిపారు ఈ ఉత్సవాలలో ఏడాది వయసున్న పిల్లలనుంచి 70 ఏళ్ల కు పైబడినసీనియర్ సిటిజన్స్ వరకు ఈ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన చేశామని తెలిపారు. క్రీడల పట్ల అవగాహన ఆలోచన ఆచరణ అన్న విధంగా ఈ జాతీయ క్రీడా దినోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు యావత్ క్రీడా కుటుంబ సభ్యులు మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. నూతన క్రీడా విధానం 2025 అమలులో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవాలను అందర్నీ భాగస్వామ్యం చేస్తూ వివిధ విభిన్న కార్యక్రమాలకు రూపకల్పన జరిగిందని ఆయన వివరించారు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులను క్రీడాభిమానులను భాగస్వామ్యం చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఖేలో ఇండియా అధికారి డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి సహస్ర హత్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ నేత బండి రమేష్ డిమాండ్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** పట్టపగలు పదేళ్ల బాలికను ఇంట్లోనే దారుణంగా హత్య చేయడం చాలా బాధాకరమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కూకట్పల్లి సంగీత్ నగర్‌లో సోమవారం బాలిక సహస్ర హత్యకు గురైన ఘటన తెలిసిందే. మంగళవారం రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులను, స్థానికులను కలిసి ఘటనపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్నారి సహస్ర హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం మన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటారనే విశ్వాసం ఉందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, మేకల రమేష్, గోవిందు, నాగరాజు, భాస్కర్, సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశన్న చొరవతో 'బస్తీబాట'లో అన్ని సమస్యలకు చెక్ : నెమలి అనిల్ కుమార్

### మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌లో ఉన్నతాధికారుల విస్తృత పర్యటన



**ఉప్పల్ -నవభూమి:** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవలే గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన "లిబస్తీబాట" కార్యక్రమంలో వెలువడిన సమస్యల గూర్చి మంగళవారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, వెంటానే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా కాప్రా ఈఈ నాగేందర్,డిఈ రూపా,ఏఈ స్రవంతి,జలమండలి డిజిఎం సతీష్,ఏఈ సిరాజుద్దీన్,ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా రేపే పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో బస్తీ వాసులు వర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి,సూపర్వైసర్ నరేష్,శివ,కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్,సురేష్ గౌడ్,రఘు,హరి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్

### హుజుర్‌నగర్ నియోజకవర్గం జాన్‌పహాడ్ గ్రామ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు
### కార్యదర్శి వెంకటయ్యపై ఎసిబి కేసు నమోదు
### ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :**హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ గా స్పందించారు. అవకతవకల విషయం వైరల్ అయిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసిబి కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏ.సి.బి అధికారులు కేసు నమోదు చేసారు. ఒకటి రెండు రోజుల్లో వెంకటయ్యను అరెస్ట్ చేయనున్నారు

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి 'బంగారు' అడుగు

- వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి
- సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం
- భవిష్యత్‌లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ
- సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు సింగరేణి భవన్, ఆగస్టు 19, 2025 సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్‌లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....**

కర్ణాటక దేవదుర్గ్‌లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

బొగ్గు మైనింగ్‌లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సు వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**3 గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్‌ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది.

అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు సింగరేణి దక్కించుకోవడం విశేషం

# ఎరువుల కొరత నివారణకు కృషి

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేష్ రెడ్డి,ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్, నాయకులు ప్రవీణ్ కుమార్,సుమన్ లతో కలిసి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో భేటీ తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరత గురించి కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.వానలు విస్తారంగా పడి వరి నాట్లు వేస్తున్న ఈ కీలకమైన సమయాన రాష్ట్రంలో ఎరువుల కొరత కారణంగా రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను సంబంధిత శాఖల మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ జే.పీ.నడ్డాలను కలిసి వివరిస్తామన్నారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,ఐపీఎస్ మాజీ అధికారి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీ డాక్టర్ బాల్క సుమన్ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు.అంతకుముందు వారు కేంద్ర సిబ్బంది పాలనా వ్యవహారాలు, శిక్షణా శాఖ (డీవోపీటీ) మంత్రి జితేంద్ర సింగ్ తో పార్లమెంటులోని ఆయన ఛాంబరులో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారు తెలంగాణలోని ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రధాన ప్రతిపక్షంపై అనవసరమైన వ్యాఖ్యలు చేస్తుండడాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు,ఆధారాలతో సహా నిరూపిస్తూ వినతిపత్రమిచ్చారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ,తమ నాయకులు కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎరువుల కొరత ఏనాడు కూడా చోటుచేసుకోలేదని,సీజనుకు ముందే సమృద్ధిగా అందుబాటులో ఉంచేవారని వివరించారు.అందుకు భిన్నంగా ఇప్పుడు రైతులు గంటల తరబడి క్యూలైనులో నిలబడి కండ్లు కాచేలా ఎదురుచూసినా కూడా దొరకడం లేదని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు.ఈ విధమైన రైతుల దుర్భర పరిస్థితుల్ని పార్లమెంట్ దృష్టికి తీసుకువద్దామంటే సమావేశాలు సజావుగా జరగడంలేదన్నారు.ఈ విషయంలో వ్యవసాయ మంత్రి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,ఎరువుల,రసాయనాల శాఖల మంత్రి జే.పీ.నడ్డాలను తమ పార్టీ ఎంపీలు కలిసి సమస్య తీవ్రతను వివరిస్తామన్నారు.అఖిల భారత సర్వీసులకు చెందిన ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు నియమ నిబంధనల ప్రకారం కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తూ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన నాయకులపై అనవసరమైన విమర్శలు చేయడం, అక్రమ కేసులు బనాయించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.

# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం తెలుగు ప్రజల, ముఖ్యంగా తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచింది ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఎన్డీఏ కూటమి ఒకవైపు.. మహాత్ముడి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతున్న ఇండియా కూటమి మరోవైపు ~ాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణం ఆయన్ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉంది పీవీ నర్సింహారావు తరువాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణం రాజకీయాలకు అతీతంగా మనం ఏకం కావాల్సిన సందర్భం ఇది తెలుగువాడికి దక్కిన గౌరవం ఉపరాష్ట్రపతి అభ్యర్థి ప్రకటన ఉభయ రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉంది చంద్రబాబు నాయుడు, కెసీఆర్, పవన్ కళ్యాణ్, కమ్యూనిస్ట్ సోదరులు, ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని గెలిపించాల్సిన అవసరం ఇప్పుడు ఉంది జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాదు.. ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయనిపుణుడు ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు ఆయన ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్ 1991 లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. ఆనాడు ఎన్టీఆర్ ఆయనపై పోటీ పెట్టకుండా మద్దతు పలికారు రాజకీయ విజ్ఞతను ప్రదర్శించారు ఈనాడు ఒక తెలుగువాడు ఉపరాష్ట్రపతి అయ్యే అవకాశం వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు విజ్ఞత ప్రదర్శించాలి మనమంతా ఏకమై ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి



## ఆశా వర్కర్స్‌కు వెంటనే ఫిక్స్ వేతనం రూ.18,000లు ఇవ్వాలి

**ఉప్పల్ -నవభూమి:** ఆశవర్కర్స్‌కు వెంటనే ఫిక్స్ వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని జూలై ఆగస్టు రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలి ఆశవర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఉప్పల్ ప్రభుత్వ హాస్పటల్ నందు తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు,గత కాలంలో ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి,సీఐటీయూ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ,ఉప్పల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జే వెంకన్న,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## తల్లి బిడ్డలు మృతి చెందిన సంఘటనలో చర్యలు తీసుకోండి



## మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** బాలనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తో తల్లి అరుణ,తన బిడ్డ మృతి కేసులో చర్యలు తీసుకొవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆదేశించారు. మంగళవారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో తల్లి బిడ్డ ల మృతి పై జిల్లా డియం హెచ్ ఓ,ఎస్సీ డిడి లతో విచారణ జరిపారు. ఈ సంఘట కు బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు పొన్ చెసి బాధిత కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని, ఎస్సీ కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం అందించాలని అదేశించారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు రాం బాబు నాయక్,ప్రవీణ్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు19:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తులో ప్రఖ్యాతిగాంచిన బహుళ జాతి సంస్థ

- నేడు మార్కెట్లోకి విడుదలైన యుపిఎస్ఎస్ఏఎస్ లిమిటెడ్ కలుపు మందు బ్రూసియా
- రైతుల ఉత్పాదకత లాభదాయకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి
- ఇది రైతులకు నమ్మకమైన సమర్థవంతమైన పంటలకు బ్రుసియా
- ఎస్ఏఎస్ లిమిటెడ్ సౌత్ ఈస్ట్ ఇండియా బిజినెస్ హెడ్ జగదీష్ ఎర్నేని





**రాజేంద్రనగర్, ఆగస్టు 19 నవభూమి-** వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రఖ్యాతిగాంచిన భారతీయ బహుళ జాతి సంస్థ యు పి ఎల్ ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ బృసియా నేడు మార్కెట్లోకి విడుదల అయిందని ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ సౌత్ ఈస్ట్ ఇండియా బిజినెస్ హెడ్ జగదీష్ యెరనేని తెలిపారు. హైదరాబాదులోని మంగళవారం బృందావన్ కాలనీ బేగంపేట్ ఆఫీస్ కార్యాలయంలో కలుపు మందు బృసియా ను మార్కెట్ లోకి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ ఎర్నేని మాట్లాడుతూ మొదటగా సంస్థ పురోగతిని వివరించారు. భారతదేశంలోని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ప్రాధాన్యతను వివరించారు. మొక్కజొన్న పంట ఈ ప్రాంతానికి ముఖ్యమైన పంటని ఆయన అన్నారు. బ్రూసియా వంటి వినూత్న పరిష్కారాలు, రైతుల ఉత్పాదకతను, లాభదాయకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇండియా ఫీల్డ్ మార్కెటింగ్ హెడ్ ప్రతాప్ రాంకంబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. బృసియా కలుపు మందు పంటకు సరైన పరిష్కారమని ఇది రైతులకు నమ్మకమైన సమర్థవంతమైన కలుపు నియంత్రణ అందిస్తుందని తెలిపారు. సౌత్ ఇండియా ఫీల్డ్ మార్కెటింగ్ హెడ్ సంగమేశ్వర మాట్లాడుతూ బ్రూసి యా ప్రత్యేకతలు, ప్రాధాన్యతలను వివరించారు. ఇటువంటి అద్భుతమైన ఉత్పత్తిని రైతులకు అందించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ యుపిఎల్ ఎస్ఏఎస్ లిమిటెడ్ భవిష్యత్ వ్యాపార వ్యూహరచన తెలంగాణలో వివరించారు. బ్రూసి యా కలుపు మొక్క ఎంత ప్రభావంతంగా పనిచేస్తుందో వివరించారు. రాష్ట్ర మార్కెటింగ్ హెడ్ కొల్లి అశోక్, నార్త్ తెలంగాణ బిజినెస్ మేనేజర్ ఎం రంజిత్ రెడ్డి, సౌత్ తెలంగాణ బిజినెస్ మేనేజర్ వాసుదేవ రెడ్డి, సౌత్ ఎసెన్షియల్ బిజినెస్ మేనేజర్ చాట్ల శ్రీనివాస్ తదితరులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. రైతులను శక్తివంతులను చేసే వినూత్న పంటల సంరక్షణ, పరిష్కారాలను అందించడంలో యుపిఎల్ ఎస్ ఏ ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. బృసియా ఆవిష్కరణలో యు పి ఎల్ ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ సుస్థిరమైన తక్కువ ఖర్చుతో కూడిన రైతు కేంద్రీత సాంకేతిక పరిష్కారాల ద్వారా భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.

## కో-లివింగ్ హాస్టళ్లలో అసాంఘిక కార్యకలాపాలు

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు
- మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 19:** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిన కో-లివింగ్ హాస్టళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతికి మదర్ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కొండాపూర్, మియాపూర్, హాఫీజ్‌పేట్, గచ్చిబౌలి, నానక్రాంగూడ, ఖాజాగూడ, తదితర ప్రాంతాలలో కో-లివింగ్, పిజి హాస్టళ్లను అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మార్చారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్నపాటి ప్లాట్లలోనే నిబంధనలకు విరుద్ధంగా ఆరేడు అంతస్తులలో వందల గదులు నిర్మించి కనీస పార్కింగ్ సదుపాయం కల్పించకుండా ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మంటగలిపే విధంగా ఒకే గదిలో యువతీ, యువకుడికి కేటాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే చోట అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి సహజీవనం చేయడం, రోడ్లపైనే మద్యం సేవించడం, పొగతాగడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల వలన హాస్టల్ పరిసరాలలో నివసించే కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కో-లివింగ్, పీజీ హాస్టళ్ల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు పరిశీలించకుండానే గదులు కేటాయిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సాహిస్తూ వేలాది రూపాయలు గుంజు తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కో-లివింగ్, పీజీ హాస్టళ్లపై తనిఖీలు జరిపి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకొని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## చెరువు పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎల్లంపేట మున్సిపల్ బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ డిమాండ్



**మేడ్చల్- ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో గల మైసమ్మ కుంట అలుగు పక్కన ఉన్న భూమిలో ఒక ప్రైవేట్ సంస్థ చెరువు స్థలాన్ని కబ్జా చేశారని ఎల్లంపేట మున్సిపల్ బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆరోపించారు. గంగస్థాన్ అనే నూతన వెంచర్ లలో సర్వే నంబర్, 575, 575/పీ లలో గల ప్రహరీ గోడ, అక్రమ కట్టడాలలు మైసమ్మ కుంట అలుగు వెళ్లే వాటర్ ఫ్లో మార్గంలో ప్రహరీ గోడ ఉన్నందువలన రైతుల పొలంలోకి వరద నీరు చేరుతుందని, దీనివల్ల పూర్తిగా పంట నష్టం జరుగుతుందని ఎల్లంపేట బిజెపి మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అన్నారు. ఈ వెంచర్ ప్రహరీ గోడ, బఫర్ జోన్లలో ఉందని అధికారులు సర్వే చేసి, హద్దులు వేసి, ప్రహరీ గోడలు డిస్మెంటల్ చేయాలని ఎల్లంపేట్ మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగకపోతే , హైడ్రా దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని ఎఫ్ టిఎల్,బఫర్ జోన్లలో ఎలాంటి కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు అక్రమ కట్టడాలను అడ్డుకోవడం లేదని ఆరోపించారు. రైతులు ఫిర్యాదు చేసిన కట్టడాలను కూల్చివేయడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి హరిబాబు రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు, పుష్ప పుల్ల రెడ్డి, మాజీ యువ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దోసాడి రాంమా చంద్ర రెడ్డి, ఎం.మహేందర్ యాదవ్, రైతులు సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో ఘనంగా కాంగ్రెస్ నేతల పుట్టినరోజు వేడుకలు: పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రవణ్‌కుమార్ గౌడ్, కాపు సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నేత బచ్చు రాజు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవనంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ శ్రవణ్‌కుమార్, బచ్చు రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, గోవిందు, కామినేని వాసు, బచ్చు మల్లీ, లక్ష్మయ్య, నలినీకాంత్, గోపాల్ చౌదరి, భూపతి, థామస్, బాబ్జి, అస్లాం తదితర నేతలు పాల్గొన్నారు

# మల్లంపేట - బాచుపల్లి ప్రధాన రహదారులు జలమయం, చెరువుల తలపిస్తున్న రోడ్లు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జలమయైన మల్లంపేట - బాచుపల్లి ప్రధాన రహదారి, ఇబ్బందులు పడుతున్నవాహనదారులు. మునిసిపల్ కమీషనర్ ఈ ప్రాంతాలన్ని పరిశీలించిన హైడ్రా,ఇరిగేషన్ మునిసిపల్ కమీషనర్. దుండిగల్ మునిసిపల్ కమీషనర్ మరియు ఇరిగేషన్ అధికారులు తమ సిబ్బంది తో కలిసి నీటమునిగిన ప్రదేశంలో మట్టి ని జెసిపి ద్వారా మట్టిని తొలగిస్తూ, రహదారి ని క్లియర్ చేస్తున్నారు

# మైనారిటీ గురుకుల సిబ్బందికి వేతనాలు చెల్లించి, గురుకులాల పట్ల నిర్లక్ష్యం వీడాలి

**పాల్వంచ ఆగష్టు 19 నవభూమి ప్రతినిది:** తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చెయ్యాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న వందలాది మంది ఔట్ సోర్సింగ్, టీచింగ్ - నాన్ టీచింగ్, నాన్ సాంక్షన్ ఉద్యోగులకు నేటి వరకు ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# త్వరలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడి ఎంపిక

## రేసులో షేక్ కాలేషా



షేక్ కాలేషా MSc, BEd, PhD (LLB)

■ తెలంగాణ రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడి ఎంపిక అనివార్యం

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రానికి కొత్త బీజేపీ అధ్యక్షుడిగా శ్రీ రామచందర్ రావు ఎన్నికైన తర్వాత పార్టీ కేడర్ కూడా బలోపేతం అయ్యిందనే అంచనాలు ఇటీవల సర్వేల్లో తేలింది. ఇటీవలే పార్టీలో కొత్తగా చేరిన బిఆర్ఎస్ నాయకులు మరియు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కొత్త అధ్యక్షుడి పనితీరు మీద నమ్మకంతోనే బీజేపీ గూటికి వచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, రాజకీయ అనుభవంతో కూడిన సామాజిక వేత్త, న్యాయవాది గతంలో విద్యార్థి సంఘం నాయకులుగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి కావడం వలన బీజేపీ పార్టీలోకి వలసలు రావడం ఖాయమని ఇతర పార్టీలలోని మాజీ నాయకులు అభిప్రాయం. ఇటీవల జరిగిన సర్వే ఫలితం ఆధారంగా తెలంగాణ రాష్ట్రం మొత్తం ముస్లిం జనాభా 12.56% గా నమోదు కావడం జరిగింది. ఒక్క హైదరాబాద్ నగరంలోని ముస్లిం జనాభా 30.13%, మెజారిటీ హిందూ జనాభా 64.93%,మూడవ స్థానంలో క్రిస్టియన్ జనాభా 2.75%, జైన మతం వారు 0.29%, సిక్కు మతం వారు 0.25%, బౌద్ధులు 0.04, పార్సీ,సింధీ కలిపి 0.04%, మరియు ఇతరులు1.56% గా ఉన్నారు.

పార్టీ సిద్ధాంత రీత్యా బీజేపీ మైనారిటీ మోర్చాలో మాత్రం ముస్లిం, క్రిస్టియన్, జైన్, సిక్కు, పార్సీ, బౌద్ధ, సింధీ మతస్తులు ఉండాలి. వీరిలో రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నో ఏళ్లుగా ముస్లిం వ్యక్తిని ఎన్నుకోవడం ఆనవాయితీగా మారింది..జనాభా దామాషా పద్ధతిలో తీసుకున్నా అధ్యక్ష పదవిలో ముస్లిం వ్యక్తిని ప్రకటించి పార్టీ సిద్ధాంత రీత్యా బీజేపీ పార్టీని భవిష్యత్తులో బలోపేతం చేస్తారని విశ్లేషకుల వాదన. గతంలో కొంతమంది నాయకులు ముస్లింలు బీజేపీ పార్టీకి ఓటు వేయరనే దురభిప్రాయంతో, ముస్లింలను, మైనారిటీ మోర్చాను పట్టించుకోలేదని ఆ వర్గం అసంతృప్తితో ఉందని కొందరి అభిప్రాయం. కానీ దానికి భిన్నంగా మహారాష్ట్రలో మాత్రం బీజేపీ మైనారిటీ మోర్చా చాలా బలంగా మారిందని అక్కడి ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ బలోపేతం కావడానికి ముస్లిం ఓటు బ్యాంకు చాలా అవసరం అని మేధావుల మాట. ఉదాహరణకు కొన్ని అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ గెలుపుకు పరోక్షంగా ముస్లింలు కారణంగా చెప్పుకోవచ్చు. కామారెడ్డి,నిర్మల్,ముధోల్, ఆదిలాబాద్,నిజామాబాద్ స్థానాలు ప్రత్యక్షంగానో,పరోక్షంగానో ముస్లిం ఓటు బ్యాంకు బీజేపీకు ఉపయోగ పడిందనే చెప్పవచ్చు. ఇప్పుడు తెలంగాణలో అధికారం కోసం బీజేపీ ప్రయత్నిస్తున్న తరుణంలో బీజేపీ మైనార్టీ మోర్చాను బలోపేతం చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. మైనార్టీలు కూడా బీజేపీకి ఓటు బ్యాంకుగా మారుతున్న సందర్భంగా మైనార్టీ మోర్చా బలోపేతానికి సరైన,సమర్థుడైన నాయకుడిని ఎంపిక చేసి, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాల్సి ఉంది.

ముఖ్యంగా రాష్ట్ర మైనారిటీ కమిటీకి అధ్యక్ష పదవికి నేతల అర్హతల జాబితాలో వినిపిస్తున్న పేరు షేక్ కాలేషా అని విశ్లేషకుల అంచనా. ఇతను ఎన్నో సంవత్సరాలుగా వృత్తిరీత్యా ప్రముఖ విద్యా సంస్థల్లో అధ్యాపకుడిగా ఉంటూనే పలు రాజకీయ,సామాజిక అంశాల పట్ల అవగాహనతో తెలంగాణ రాష్ట్ర బీజేపీలో పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఎంతో మంది విద్యార్థులను ఇంజనీరింగ్. వైద్య విద్యా ర్థులు గా తీర్చి దిద్దిన ఘనత ఆయ నకే సొంతం అని చెప్పవచ్చు. అంతేగాక పాతబస్తీలో అత్యధిక విద్యార్థులు తమకు గణితంలో పేరెన్నికగన్న గురువుగా చెప్పుకుంటారు. అధిష్టానం తుది తీర్పు విషయంలో కూడా ఇతనిని అధ్యక్ష పదవికి ఎంపిక చేసి ప్రజలకు బీజేపీ పార్టీకి సమన్వయ కర్తగా, సేవలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మైనింగ్‌కు త్వరితగతిన అనుమతులివ్వాలి: ఎంపీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** మన దేశంలో మేజర్ మినరల్స్ కంటే మైనర్ మినరల్స్ చాలా ఎక్కువగా ఉన్నాయని, 2,000 కన్నా తక్కువ మేజర్ మినరల్ మైన్స్ ఉంటే, 60,000 పైగా మైనర్ మినరల్ మైన్స్ ఉన్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఇవి 30 మిలియన్ల మందికి పైగా ప్రజల జీవనోపాధిని ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ -2025 బిల్లును బొగ్గు గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇవి అధిక నియంత్రణలో, గుర్తింపు తక్కువగా, పాతకాలపు విధానాలలో ఇరుక్కుపోయాయని పేర్కొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గాంధీ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** ఈ పర్యటన లో గాంధీ అసుపత్రి లో అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. అసుపత్రికి వచ్చిన రోగులతో అప్యాయంగా మాట్లాడారు. అసుపత్రి లో అందిస్తున్న చికిత్స లపై రోగులను , వారి వెంట వచ్చిన సహాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, గాంధీ అసుపత్రి పనితీరు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో గాంధీ అసుపత్రిలో సేవల బలోపేతం పై చర్చించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసుపత్రులలో సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే, గాంధీ అసుపత్రిలో ఉన్న సిటి స్కాన్, లతో పాటు ఇతర హెల్త్ ఎక్యూప్మెంట్ ను పూర్తి స్థాయిలో వినియేగంలోకి తేవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను అదేశించారు. హెల్త్ ఎక్యూప్ మెంట్ ను పూర్తి స్థాయిలో మరమత్తులు చేసేందుకు (ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ ) ను ఏర్పాటు చేసుకొని ఇంజనీరింగ్ అదికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి అధికారులను అదేశించారు. అసుపత్రిలో శానిటేషన్ సమస్య , డ్రైనేజీ సమస్య పరిష్కరానికి లను ఏర్పాటు చేయాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రిలో అన్ని అపరేషన్ థియోటర్లు ఓకే చోట ఉండేలా ఎర్పాటు పై కమీటి నీ నియమించి నివేదిక ను సమర్పించాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రి కి వచ్చే పెషంట్ల సహాయకుల కోసం ప్రస్తుతం ఉన్న షెడ్డు స్థానంలో నిధులతో కోత్తగా 5 అంతస్తుల భవనాన్ని నిర్మించాలని మంత్రి అదేశించారు. గాంధీ అసుపత్రిలో వైద్య సేవల బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి అదేశించారు. వైధ్య సేవల అందించటంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేదిలేదని మంత్రి దామోదర్ రాజనర్సింహా హెచ్చరించారు. గాంధీ అసుపత్రిలో , సర్జరీలు, స్పెషాలిటీ సేవలు, సూపర్ స్పెషాలిటీ సేవలను అందించేందుకు ప్రజా వైద్యాన్ని బలోపేతం చేస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**మేడ్చల్- ఆగస్టు 19:(నవభూమి బ్యూరో)** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంట గది, స్టోర్ ను పరిశీలించి, వంట పదార్థాలపై ఎలాంటి పురుగులు, దోమలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూతలు ఉంచాలని, భోజనం పూర్తి నాణ్యతగా వండి వడ్డించాలని, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య లోపం, ఆహారం కలుషితం వంటి కారణాలవల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకూడదని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, అంతేకాక పరిసరాలు సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను, ఉపాధ్యాయులను ఆదేశించారు. స్కూల్, కాలేజీ స్ట్రేంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.

తరగతి గదులలో తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు తెలిపారు.

మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్సైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి పలు ఆహ్వానాలు, వినతులు





**కుత్బుల్లాపూర్- ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలోభాగంగానియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## బాచుపల్లి అంబేద్కర్ కాలనీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి: సిఐటియు



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి అంబేద్కర్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్ కి స్థానిక సిఐటియు నాయకత్వం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కమిషనర్ సాబీర్ అలీ సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి 18 , 19 డివిజన్స్ అంబేద్కర్ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతుందని, వెంటనే కబ్జా నుంచి స్మశాన వాటికను పరిరక్షించి, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి గేటును ఏర్పాటు చేయాలని కోరారు. స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలైన విద్యుత్తు సరఫరా, లైట్లు, మంచినీరు , బోరు ఏర్పాటు చేసి స్నానపు గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పరిశుభ్రతను నెలకొల్పి అంత్యక్రియలు నిర్వహించుటకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాలనీలోని పబ్లిక్ బోర్ మోటారు గత నెల రోజులుగా పనిచేయటం లేదన్నారు. స్థానిక ప్రజానీకం నీటి సరఫరా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ కాలనీ లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కాలనీలో కరెంట్ పోల్స్ 224, 225, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారయ్యి తిరగటానికి అనేక ఇబ్బందులనుఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఈ రోడ్డు శాంక్షన్ అయ్యి, శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. కావున వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు నీరుడి యాదయ్య, కర్రె నవీన్, కే ఆంజనేయులు, బైండ్ల ప్రవీణ్ పాల్గొన్నారు

## నిజాంపేట బండారి లేఔట్ సమస్యలను పరిష్కరించండి















**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ లో నెలకొన్న పలు సమస్యలను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని పరిష్కరించాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ కోరారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయాలలో నాయకులు బండారి లేఔట్ కాలానికి ఉచిత మంచినీటి సరఫరా చేస్తామని, కాలనీ పరిధిలో ఉన్న పలు పార్కులను అభివృద్ధి చేస్తామని కాలనీకి ఆనుకుని ఉన్న తురకచెరువు సుందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని పలు వాగ్దానాలు ఎన్నికల ముందు శంకుస్థాపనలతో ఊదరగొట్టిన ప్రస్తుత హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేక్ గారు చెరువు సుందరీకరణ గాలికి వదిలేసారని, తుర్కచెరువు సుందరి కార్యక్రమంలో భాగంగా గుర్రపు డెక్క తొలగించడానికి, బోటింగ్ ఏర్పాట్లని కోట్ల రూపాలు స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతులు మారాయని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులైన తురక చెరువు సుందరి కన్నా పైన దృష్టి పెట్టాలని వారాంతపు సంత వలన కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని కాలనీలో కుక్కల బెడద, దోమల సమస్య విపరీతంగా ఉందని కాలనీలలో అంతర్గత రోడ్లు డ్రైనేజీల సమస్య శాశ్వత పరిష్కారాలు చూపాలని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న చెవిటోడు ముందు శంఖం ఊదినట్టుగా ఉందని కాలనీ అంటే నేనే నేనే అంటే కాలనీ అని సంక్షేమ సంఘం, కమ్యూనిటీ హాల్ చివరికి కాలనీలోని దేవాలయంలోని డబ్బులను కూడా అవకతవకులు చేసిన గనులు టిఆర్ఎస్ నాయకులని అధికారం పోయేసరికి ప్రజలకు ముఖం చాటేస్తున్నారని 2021లో బండారి లేఔట్ రోడ్ నెంబర్ 10 తురకచెరువు సమీప కాని స్థలం నుండి వచ్చే వరద నీటిని డ్రైనేజీలో కలిపెందుకు సరియైన ప్రమాణాలు పాటించాలని అప్పటి బి ఆర్ ఎస్ నాయకుడికి తెలియజేస్తే పెడచెవిన పెట్టి నాసిరకంగా పనులు పూర్తి చేయడం ద్వారా ప్రజాధనం వృధా కావడమే కాకుండా తిరిగి రోడ్డుపైకి వరద నీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీలో పలుసమస్యలు పేరుకు పోతున్నాయని త్వరలోనే కాలనీ అసోసియేషన్ ఆక్టివ్ చేసి బండారి లేఔట్ కాలనీ అభివృద్ధికి కాలనీవాసులందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాలనీ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు

## కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేయాలి

### ■ బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్



**కుత్బుల్లాపూర్- ఆగస్టు19(నవభూమి ప్రతినిధి)** మనం జిల్లా ప్రతినిధి .మేడ్చల్ పట్టణంలో విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా, ఏకపక్షంగా కేబుల్ వైర్లను కట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ తెలిపారు. ఈ చర్య వల్ల కేబుల్ ఆపరేటర్లు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని . కేబుల్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని, విద్యుత్ అధికారులు, ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కట్ చేశారని ఈ చర్య విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి తీసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ఈ పద్ధతి సరైనది కాదని పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్లు జీవనోపాధిని కోల్పోయేలా చేయడం సమంజసం కాదన్నారు. విద్యుత్ శాఖ ఈ చర్య తీసుకునే ముందు, కేబుల్ ఆపరేటర్లకు తగిన నోటీసు ఇవ్వాలని, వైర్లను తరలించడానికి లేదా సరి చేసుకోవడానికి వారికి తగినంత సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి హెచ్చరిక లేకుండా వైర్లను కట్ చేయడం వల్ల కేబుల్ ఆపరేటర్లకు భారీగా ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. దీనివల్ల ఇంటర్నెట్ కేబుల్ టీవీ సేవలు నిలిచిపోయి, వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించి, కేబుల్ ఆపరేటర్లకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేబుల్ ఆపరేటర్ల పోరాటానికి బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.

## వర్షాల సందర్భంగా రోడ్లపై నీరు..





**కుత్బుల్లాపూర్-ఆగస్టు19:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ద్వారకా నగర్ ఉషోదయ కాలనీ ఫేస్ 2 లొ వర్షాల సందర్భంగా రోడ్లపై ఉన్న వర్షం నీటిని. డ్రైనేజ్ సమస్యను హైడ్రా వాటర్ వర్క్స్ కలిసి పని చేయిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## నీటి మునిగిన గాగ్లిల్లాపూర్ 214 చర్చ్: పట్టించుకోని అధికారులు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ 214 లో ఇళ మదం బారీగా వరానికి ఇళలోకీ నీరు చేరడంతో నిద్రాహారాలు మాని



ఆర్తనాదం తో మున్సిపల్ , రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక మాజీ కౌన్సిలర్ జాస్పిన్ సుధా కర్ రెడ్డి, అధికార పార్టీ ఆరోపించిన స్థానిక బీజేపీ నాయకులు,మున్సిపల్ బీజేపీ ఉపాధ్యక్షురాలు ఎన్ రోజా అధికారులు అధికార పార్టీ నాయకులు

## కిరాణా షాపులో చోరీ

**కుత్బుల్లాపూర్ -ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ మీ సేవ పక్కనే ఉన్న శ్రీ లక్ష్మి గణేష్ కిరాణా దుకాణంలో చోరీ... కౌంటర్ లోని డబ్బులు, సీసీ కెమెరా డీవీఆర్ ఎట్టుకెళ్లిన దొంగలు. దుకాణదారుడి ఫిర్యాదుతో ఘటనా చేరుకున్న పోలీసులు... దర్యాప్తు చేస్తున్నారు.

## అర్థం కాని కోర్సు.. ఒత్తిడితో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**వరంగల్-నవభూమి:** అర్థం కాని చదువుతో సతమతం అవుతున్నానని, ఈ చదువు తనతోకాదని, చెల్లినైనా నచ్చిన కోర్సులో జాయిన్ చేయించి మంచిగా చదవించండంటూ తల్లితండుల్రకు సూసైడ్ నోట్ రాసి ఇంటర్ విద్యార్థిని తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన అదివారం హనుమకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో చోటు చేసుకుంది. హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి కుమార్- కవిత దంపతులు.. వారి పెద్ద కూతురు శివాని(16)ని హనుమకొండలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం జేఈఈ బ్యాచ్‌లో జాయిన్ చేశారు. అయితే శివానికి మాత్రం ఎంసెట్ బ్యాచ్‌లో కొనసాగాలని ఉన్నప్పటికీ తల్లిదండ్రుల కోరిక మేరకు జేఈఈ మెయిన్స్ కోర్సులో జాయిన్ అయింది. ఆమెకు జేఈఈ తరగతులు అర్థం కాకపోవడంతో అదివారం ఉదయం కళాశాల మూడో అంతస్థులోని తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన సహచర విద్యార్థిని.. కళాశాల యాజమాన్యానికి సమాచారం చేరవేయడంతో హుటాహుటినా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థిని మృతిచెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. కాగా, ఇష్టం లేని కోర్సులో ఇమడలేకపోతున్నానని, ఇక చావే దిక్కు.. అని, చెల్లినైనా మంచిగా చదివించండంటూ రాసుకున్న సూసైడ్ నోట్ మృతురాలి లాకర్‌లో లభ్యమైంది. తండ్రి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు.

# సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

■ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం షాపూర్ నగర్ లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం మహారాజ గార్డెన్లో ఆగస్టు నెల 20,21,22, సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఉంటాయని తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు1000 మంది పైగా ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారని అన్నారు రాజకీయ, ప్రభుత్వ పాలన అనుకూలంగా ఉన్నాయా వ్యతిరేకంగా ఉన్నాయని విశ్లేషణలు ఉంటాయని అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించి ప్రజల ఉద్యమాలపైన పార్టీలను కలుపుకొని పోవాలా ఎన్నికలలో కొనసాగే విధి విధానాల పై సమావేశాలు ఉంటాయని ప్రజలను కలుపుకొని పోయే పార్టీల పట్ల సభలో చర్చించుకుంటామని గ్రామ, మండల, జిల్లా రాష్ట్రంలో పార్టీ బలోపేతనంపై విశ్లేషణలు ఉంటాయని ఈ రాష్ట్రంలో కనీస వేతనాలపై ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై సమావేశాలు ఉంటాయని భవిష్యత్తు కార్యచరణలు ప్రకటిస్తామని మూడు సంవత్సరాలకో సరి సిపిఐ మహాసభలు ఉంటాయని కమ్యూనిస్టు పార్టీ అంటే సమాజం దశదిశలు మార్చగల పార్టీ అని అన్నారు ప్రతి ఒక్కరు ఈ మహాసభలు విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు హేమంతరావు కొత్తగూడెం కార్యదర్శి సాబీర్ పాషా జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.డి యూసుఫ్ కార్యనిర్వాహణ అధ్యక్షులు కే. యేసురత్నం,మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్, కోశాధికారి కే.స్వామి కార్యవర్గ సభ్యులు వి.హరినాధరావు, నాయకులు పాల్గొన్నారు

# చంద్ర రాజేశ్వరరావు ఎన్సీఎల్ కాలనీ గుడిసె వాసులను మౌలిక వసతులు కల్పించాలి





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు జీడిమెట్ల పేట్ బషీరాబాద్ చంద్ర రాజేశ్వరరావు ఎన్ సిఎ ల్ కాలనీ గుడిసె వాసుల కాలనీని దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు సందర్శించి గుడిసె వాసులు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకున్నారు 40 సంవత్సరాల నుండి దళిత కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని డ్రైనేజీ త్రాగునీరు మరుగుదొడ్లు లేక దురుగంధమైన పెద్ద కాలువ ఉండడం వల్ల అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని పట్టాలు వచ్చిన రాజకీయ నాయకులు దగ్గర పెట్టుకొని ఇవ్వడంలేదని అన్నారు అధికారులు వెంటనే స్పందించి గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు గారు అన్నారు గుడిసె వాసు వాసుల కాలనీలో పాదయాత్ర నిర్వహించి భవన నిర్మాణ కార్మికుడు రాజు ప్రమాదంలో నడుము విరిగి ఇబ్బంది పడుతున్న రాజును పరమార్శించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అయోధ్య రాజు వెంకటేష్ పాల్గొన్నారు

# మేడ్చల్ జిల్లాలో అలుగు పారుతున్న చెరువులు

■ చెరువులు కుంటలకు జలకళ

■ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు





**మేడ్చల్-ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో చెరువులు కుంటలు నుండి అలుగు పారుతున్నాయి. జిల్లాలో ఏ చెరువు చూసిన నిండుకుండలా దర్శన మిస్తున్నాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షపాతం ఆశించిన మేరకు నమోదు కావడంతో చెరువులకు జలకలసంతరించుకుంది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమౌతుంది. ఒక మేడ్చల్ మండలంలో 129 చెరువులు ఉండగా దాదాపు 20 చెరువులు అలుగు పాడుతున్నాయి. మల్కచెరువు వద్ద గంగా పూజలు ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ మల్క చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతుంది. మల్కా చెరువు వరద నీటితో నిండుకుండలా మారి అలుగు పాడడంతో గ్రామస్తులు మల్కచెరువు కు గంగా పూజ చేశారు. మల్కా చెరువు అలుగు ఎప్పుడు పారిన వీర్లపల్లి అంజిరెడ్డి కుటుంబం గంగా పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సైతం మల్కా చెరువు అలుగు పారడంతో భక్తిశ్రద్ధల మధ్య గంగా పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి రాజ మల్లారెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యరెడ్డి, రామేందర్ రెడ్డి, ఎండి గౌస్, టీ. అశోక్, ఎస్. శ్రీనివాస్ గౌడ్, రాజ మల్లేష్ మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ మీ హరిబాబు, ఈ సుదర్శన్, నరేష్ పి ప్రవీణ్ చిన్న,సాయినాథ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.మేడ్చల్ పెద్ద చెరువు కు అలుగు మేడ్చల్ పెద్ద చెరువు గౌడవెల్లి చెరువు లు అలుగు పారుతున్నాయి. మేడ్చల్ పెద్ద చెరువు, గౌరవెల్లి చెరువులకు పెద్ద ఎత్తున వరద నీరు వతి చేరింది. దీంతో ఈ చెరువులు జలకల సంతరించుకున్నాయి. మేడ్చల్ పెద్ద చెరువు అలుగు పారుతుండడంతో నీటి అందాలను చూడడానికి భారీ ఎత్తున ప్రజలు పెద్ద చెరువు వద్దకు చేరుకున్నారు. రెండు రోజులపాటు ఏడతెరిపి లేకుండా పడిన వర్షాలతో సోమవారం కొంత విరామం ఇవ్వడంతో ప్రజలు పెద్ద చెరువు వద్దకు చేరుకొని అలుగు పారుతున్న నీటి జలాలను చూస్తూ ఎంజాయ్ చేశారు. తొలకరి జల్లులు పడుతున్న లెక్కచేయకుండా పెద్ద చెరువు వద్ద సరదాగా గడుపుతూ ఎంజాయ్ చేశారు.అప్రమత్తంగా ఉండాలిజిల్లాలో చెరువులు కుంటలు నిండి అలుగు పారుతుండడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. చేపలు పట్టేందుకు చెరువుల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అత్యవసరం అనుకుంటే తప్ప ఎవరు బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు

# భారీ వర్షంతో చెరువులు తలపిస్తున్న మల్లంపేట్ రోడ్డులు

## సహాయక చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు






**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** భారీవర్షాలకు దుండిగల్ మున్సిపల్ పరిధిలో వున్న మల్లంపేటలోని చెన్నాం చెరువు అలుగు నుండి ప్రవాహం ఎక్కువగా రోడ్డు మీదకు రావడం వల్ల, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, వెంటనే స్పందించి ప్రజలకు, రవాణాకు ఇబ్బంది కాకుండా జెసిపితో నీటి ప్రవాహం ఎక్కువగా పోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది, అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా వర్షపు నీరు ఎక్కువగా నిల్వ ఉన్న, చెట్లు రోడ్డు అడ్డంగా విరిగిపడిపోయినా, పాత ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్న, కరెంటు తీగలు స్తంభాలు డేంజరస్ పరిస్థితిలో ఉన్న, మా మున్సిపల్ మూన్ సూన్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7995824443, సంప్రదించగలరు, ఈ హెల్ప్ డెస్క్ అనేది 24/7 అందుబాటులో ఉంటుంది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు

# చెక్ పోస్ట్ వైన్స్‌లో పైకప్పు తీసిచోరీ



**మేడ్చల్- ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** కోసం మేడ్చల్ చెక్ పోస్టులోని శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుమల వైన్స్ లో దొంగతనమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పైకప్పునుండి రేకులు తీసి లోపల చొరపడి మందు బాటిల్స్, నగదును ఎత్తుకెళ్ళిన దృశ్యాలు సీసీ పుటేజ్ లో రికార్డ్ అయ్యాయి. 3 నెలలక్రితం ఇలాంటి ఘటనే జరిగిందని యాజమాని రాజిరెడ్డి వాపోయారు. దొంగతనాలను అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో 10 ఖరీదైనా ఫుల్ బాటిల్స్, 20 వేల నగదును ఎత్తికెళ్లారని ఆయన తెలిపారు. వైన్స్ షాప్ యాజమాని ఫిర్యాదుమేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నారు

# వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

- సత్వరమే నష్ట నివారణ చర్యలు చేపట్టాలి
- నిరంతర సాగునీటి సరఫరాకు ఆదేశాలు
- సంవత్సరం పొడవునా నీటి సరఫరాకు నీటిపారుదల ట్యాన్క్‌లను నింపండి
- నష్ట నివారణ పనులలో ఉపేక్షిస్తే సహించేది లేదు
- బుధవారం రోజున ఎల్లంపల్లి,శ్రీరాంసాగర్,మిడ్ మానేరు ప్రాజెక్టుల సందర్శన
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో పాటు కృష్ణా,గోదావరి నదుల నీటి ప్రవాహం ఉధృతం అవుతున్న దృష్ట్యా నీటిపారుదల శాఖాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల ఉధృతికి ఎక్కడైనా గండ్లు పడితే సత్వరం పూడ్చివేత చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున తాజాగా వస్తున్న నీటి ప్రవాహాలతో రాష్ట్రంలోని నీటి ట్యాన్క్ లు అన్ని నింపాలన్నారు.తద్వారా రైతాంగానికి సంవత్సరం పొడవునా నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. తాజాగా సంభవిస్తున్న వర్షాలతో గోదావరి జలాశయాలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపద్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి ప్రాజెక్టు,నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టులను సందర్శించి సమీక్షించ నున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తాజాగా కురుస్తున్న వర్షాలతో రోజు రోజుకు పెరుగుతున్న నీటి ప్రవహాల ఉధృతి నేపద్యంలో మంగళవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా ఇంజినీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ.ఎన్.సీలు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు సి.ఇ లు ఎస్.ఇ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ లో నీటి ప్రవాహాలు గణనీయమైన స్థాయికి చేరుకున్నాయని, జూరాలలో 2.18 లక్షల క్యూసెక్కులు, నాగార్జున సాగర్ లో ఔట్ ఫ్లో 3.95 లక్షల క్యూసెక్కులుగా నమోదు అయిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో కిందటెడాది ఇదే రోజుకు 192.97 టి.యం.సీలు ఉండగా ఈ సంవత్సరం ఇదే రోజుకు 198.81 టి.యం.సి ల నీరు చేరిందన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టులోనూ 312.05 టి.యం.సి ల నీటి సామర్థ్యానికి గాను ఇప్పటికే 297.15 టి.యం.సీల నీటి నిల్వలు చేరుకున్నాయన్నారు. మరోవైపు తాజా వర్షాలకు గోదావరి బేసిన్ లో కుడా భారీగా నీటి ప్రవహాలు నమోదు అయినట్లు ఆయన వివరించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 90.30 టి.యం.సి నీటి సామర్థ్యానికి గాను 73.37 టి.యం.సి ల నీరు చేరిందని అదే విదంగా సింగూర్ ప్రాజెక్టులోనూ 19.48 టి.యం.సి ల నీటితో నిండిదన్నారు.గత సంవత్సరంతో పోల్చి చూస్తే 14.91 టి.యం.సి ల నీరు పెరిగిందన్నారు. ఇదే వరద ప్రవాహాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ ట్యాన్క్ లలో సమృద్ధిగా నీరు వచ్చి చేరుతుందన్నారు.మొత్తం రాష్ట్రంలో 34,740 ట్యాన్క్ లు ఉండగా 12,023 ట్యాన్క్ లు ఇప్పటికే పూర్తి స్థాయిలో నిండగా 9,100 ట్యాన్క్ లలో 75 నుండి 100 శాతానికి నీరు చేరుకుందన్నారు. సాగునీటి కి సమృద్ధిగా నీరు అందించాలన్న ప్రభుత్వసంకల్పానికి అనుగుణంగా నీటి నిర్వహణ చేపడుతున్నా మన్నారు. అదే సమయంలో తాజా వర్షాల ఉధృతికి దెబ్బ తిన్న 177 ట్యాన్కు ,కాలువలు,లిఫ్టు ల పునరుద్ధరణకు 335 కోట్ల రూపాయల అంచానతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. 3,500 చోట్ల తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.శాశ్వతంగా పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. అదే సమయంలో నష్ట నివారణ చర్యలు చేపట్టడంలో ఉపేక్షిస్తే సహించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు. వానాకాలం పంటకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకు అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటికి 388 టి.యం.సి ల నీటి అవసరం ఉందని గుర్తించామన్నారు.చివరి అంచు వరకు సాగు నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలుగ కుండా చూడాలని జిల్లా స్థాయి అధికారులకు ఆయన సూచించారు. వానాకాలంతో పాటు యాసంగి పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గాను గోదావరి జలాలను ఆయా రిజర్వాయర్ లలో నిలువ ఉంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సనకూర్చుకోవలన్నారు. కడెం, ఎల్లంపల్లి లతో పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో సమృద్ధిగా నీటిని నిలువ ఉంచడం ద్వారా సంవత్సరం పొడవునా సాగునీరు అందించేందుకు గాను వాటికి అనుబంధంగా ఉన్న చిన్న నీటిపారుదల ట్యాన్క్ లన్నింటిని నింపాలని ఆయన ఆదేశించారు.

# జగద్గిరిగుట్టలో చైన్ స్నాచింగ్ పాల్పడిన నిందితుడి అరెస్టు

- బాధితురాలికి అప్పగించిన పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనం నిందితుల అరెస్టు 19.08.2025న, మధ్యాహ్నం 1:30 గంటల ప్రాంతంలో, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనం సంఘటన జరిగింది. బాధితురాలు, అల్వాల్ మౌనిక (23 సంవత్సరాలు, వృత్తిరీత్యా దర్జీ, అల్విన్ కాలనీలోని తూర్పు సాయి నగర్ నివాసి ఆదిత్యనగర్‌లోని తన దర్జీ దుకాణం నుండి భోజనం కోసం ఇంటికి తిరిగి వెళు తుండగా. ఆమె వాసరా హై స్కూల్ సమీపంలోకి చేరుకున్నప్పుడు, నిందితుడు మామిడి సురేష్ ఎస్ఓ ఎల్లయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినవాడు ఆమె వద్దకు వచ్చి ఆమె మెడలో నుండి 3 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొని అక్కడి నుండి పారిపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే, డీసీపీ బాలానగర్ కె. సురేష్ కుమార్, ఐపీఎస్ సూచనల మేరకు, ఏసీపీ బాలానగర్ పి. నరేష్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి, జగద్గిరిగుట్ట క్రైమ్ సిబ్బందిని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన క్రైమ్ టీం గంటన్నర వ్యవధిలోనే నిందితుడిని. పట్టుకున





దొంగిలించ బడిన 3 తోలాలబంగారుమంగళసూత్రాన్ని విజయవంతంగా స్వాధీనం చేసుకుంది. రికార్డు సమయంలో కేసును వేగంగా సమర్థవంతంగా పరిష్కరించినందుకు డీసీపీ బాలానగర్ కె. సురేష్ కుమార్ ఏసీపీ బాలానగర్ పి. నరేష్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ జగద్గిరిగుట్ట కె. నరసింహా, డీఐ నరేందర్ రెడ్డి మరియు క్రైమ్ సిబ్బందిని అభినందించారు

# లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి మంత్రిదు ద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-సిఎంఆర్ ఎఫ్ మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్పార్టీకార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎ నటిగర్ వాసులు కుర్వ రంగన్న రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ గారికి రూ.25,000/-, 125 డివిజన్ గాజులరామారం వసూలు పి.నాగేష్ గారికి రూ.37,500/- సిఎం ఆర్ ఎఫ్మంజూరి పత్రాలను చెక్కులు అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న నివాసాలు

## బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నేత బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాల్లో నివాసాలు దెబ్బతిన్నాయి. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్, ప్రభాకర్ రెడ్డి నగర్‌లో చంద్రకళ అనే మహిళ ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత గృహాన్ని సందర్శించారు. చంద్రకళను వివరాలు అడిగి తెలుసుకొని ఆమెకు అండగా నిలిచారు. ఇంటి పునర్నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, బాకీ, తూము సంతోష్, మేకల రమేష్, గోవిందు, నాగరాజు, భాస్కర్, సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణ మాఫీ చేసే వరకు ఉద్యమిస్తా: రైతు రుణమాఫీ సాధన సమితి కంట్లం గౌరీశంకర్ శంకరప్ప



**మేడ్చల్- ఆగష్టు19 : (నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ శివ రెడ్డి గూడా హనుమాన్ ఆలయ ప్రాంగణంలో రైతు రుణమాఫీ సాధన సమితి కంట్లం గౌరీ శంకర్ శంకరప్ప ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రైతు రుణమాఫీ ఏ విధంగా ముందుకు వెళ్లాలనే, ప్రభుత్వంపై పోరాటం రైతులకు రుణమాఫీ చేసే వరకు కార్యచరణ నిర్ణయించడం జరిగింది.ఈ నేల 23,న శనివారం రోజున ఎదులాబాద్ గ్రామం లో రైతు సమావేశం తదుపరి కార్యచరణ ఆ రోజు నిర్ణయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మాయ నరేష్, నాయకులు బసవరాజు గౌడ్, రైతులు కట్టా హరినాద్ రెడ్డి, కోటిరెడ్డి, బి రెడ్డి రవీందర్ రెడ్డి, కట్ట మధుసూదన్ రెడ్డి, కొత్త కాపు జైపాల్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బొంత జైపాల్ రెడ్డి,మురళి.తదితరులు పాల్గొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానందున రైతు రుణమాఫీ సాధన సమితి ఏర్పాటు చేయడం జరిగింది కావున ఘట్కేసర్ ఉమ్మడి మండలంలో ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

# ప్రముఖ క్యాన్సర్ నిపుణులతో సమావేశం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 19 :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని సచివాలయంలో ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ గౌరవ సలహాదారులు నోరి దత్తాత్రేయులుతో సమావేశమయ్యారు ఈ సమావేశంలో నోరి దత్తాత్రేయులు రాష్ట్రంలో క్యాన్సర్ నిర్మూలన పై రూపొందించిన పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2025 సంవత్సరానికి 55 వేల కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ రహిత తెలంగాణ గా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన పలు అంశాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గారితో చర్చించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయో వైద్య శాఖ అధికారులు నోటి పై చేయాలన్నారు. క్యాన్సర్ బాదితుల డెటా ను నమోదు చేసుకోవాలన్నారు. క్యాన్సర్ నివారణ పై పరిశోదన లు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ బాదితులకు మెరుగైన వైద్య సాయం ను రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా సేవలను అందించడాన్ని స్వాగతించారు.90 శాతం క్యాన్సర్ రోగాలను రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సేవలలో కవర్ అవుతున్నాయన్నారు. నిమ్స్ , క్యాన్సర్ అసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాలున్నాయన్నారు. క్యాన్సర్ ను తోలి దశలో గుర్తించేందుకు అన్ని జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో పాజిటివ్ వచ్చిన బాదితులను గుర్తించి వారిని సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే అసుపత్రులకు రిపర్ చేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ బాదితుల కోసం డే కేర్ సెంటర్ల ను ఏర్పాటు చేయాలని కోరారు. నిమ్స్ లో క్యాన్సర్ చికిత్స లను అందిస్తున్న సమాచారం ప్రజలకు తెలిసేలా క్యాన్సర్ అవగాహన సదస్సులను నిర్వహించాలి. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండేలా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించాలి. క్యాన్సర్ బాదితుల వైద్యం కోసం ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ క్యాన్సర్ బాదితులకు అందిస్తున్న పలు సేవలను మంత్రి దామోదర్ రాజనర్సింహ డాక్టర్ నోరి దత్తాత్రేయులకు వివరించారు. క్యాన్సర్ పై అవగాహన కోసం వర్క్ షాపులను ప్రతి మెడికల్ కాలేజీలో నిర్వహించాలని మంత్రి వైద్య శాఖ అధికారులను అదేశించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను పెద్ద ఏత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారి ని రేగ్యూలర్ గా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని మంత్రి అధికారులను అదేశించారు.తోలి దశలో క్యాన్సర్ ను గుర్తించేందుకు వైద్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి అధికారులను అదేశించారు.

# ముసాపేటలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

■ ప్రత్యేక పూజలు పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** మూసాపేట వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 24వ కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ పెద్ద బుద్ధి దామోదరయ్య, లోకేష్ సాగర్, మన్నెం సాగర్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, మేకల రమేష్, గోవిందు, నాగరాజు, భాస్కర్, సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు, పర్వతమ్మ పాల్గొన్నారు.

# మాలపోచమ్మ దేవాలయ నిర్మాణానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ. 10లక్షలు విరాళం



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 19:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీలో నిర్మిస్తున్న మాలల పోచమ్మ దేవాలయానికి ముందుగా రూపాయలు ఏడు లక్షలు ఈరోజు రూపాయలు మూడు లక్షలు మొత్తం కలిపి రూపాయలు.10.00.000/- పది లక్షలు మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ సమక్షంలో మాల పోచమ్మ కమిటీ సభ్యులైన పడగం ప్రవీణ్ కుమార్. ఎజ్జల రఘు. ఎజ్జల రాజేష్. గడ్డం శ్రీనివాస్. ఎజ్జల జగన్. మేకల సుధాకర్. ఎజ్జల శ్రీనివాస్. ఎజ్జల కృష్ణ. ఎజ్జల గణేష్. లకు రూపాయలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తి మల్లారెడ్డి ని. ఎన్నికల ముందు కేసర్ టౌన్ లోని మాల పోచమ్మ దేవాలయం నిర్మిస్తానని ముందుకు వచ్చి అప్పుడే ఏడు లక్షల రూపాయలు ఇచ్చి దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని. మాకు నియోజకవర్గ ప్రజలకు ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం చాలా అదృష్టమని మల్లారెడ్డి విద్యా సంస్థలు వైద్య సంస్థల పరంగా ప్రజలకు చేస్తున్న సేవలు అమోఘమని ఆయన అన్నారు. ఘట్కేసర్ లో మాలపోచమ్మ దేవాలయాని నిర్మించడం వల్ల మాల సామాజిక వర్గం ఎల్లప్పుడూ మీకు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా మల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాల పోచమ్మ దేవాలయ కమిటీ మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్

## పరామర్శించిన కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరీ సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** సీనియర్ పాత్రికేయుడు విద్యా వెంకట్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన రాందేవ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే పలువురు రాజకీయ నాయకులు, స్నేహితులు, సహచరులు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరీ సతీష్ రెడ్డి, మేకల మైకేల్ లు హాస్పిటల్‌కు వెళ్లి విద్యా వెంకట్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యా వెంకట్ త్వరగా కోలుకోవాలని స్థానిక పాత్రికేయ వర్గాలు, రాజకీయ నాయకులు ఆకాంక్షిస్తూన్నారు.

# ముదిరాజ్ సంఘం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ, చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన దినోత్సవం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, నాయకులు సునీల్ తదితరులు.

# శంకరజ్యోతికి గణితంలో పిహెచ్‌డి పట్టా

**ఖమ్మం, నవభూమి ఆగస్టు 19:** ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ గురుకులం డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న జి.శంకరజ్యోతి గారికి గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా లభించింది. ఏ స్టడీ ఆన్ రెగ్యులర్ డామినేషన్ ఇన్ లైటక్ గ్రాఫ్స్ అనే అంశంపై చేసిన పరిశోధన పత్రానికి ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్.డి డిగ్రీని మంజూరు చేసింది. హన్మకొండ జిల్లా, దామెర మండలంలోని కోగిలివాయి గ్రామానికి చెందిన జి.సరోజన-అదిరెడ్డి దంపతుల మూడవ కుమారుడు గట్ల అనిల్‌రెడ్డి సతీమణి శంకరజ్యోతి, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో విద్యను అభ్యసించారు. గణితం కష్టంగా అనిపించే వారికి సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలనే లక్ష్యంతోనే పిహెచ్.డి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వొకేషన్ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి.నారాయణ, యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరజ్యోతికి డాక్టరేట్ పట్టాను ఇస్రో చైర్మన్ వి.నారాయణ, కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప నుండి డబల్ బెడ్ రూమ్స్, స్మశానవాటిక కి వెళ్లే రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి సిపిఎం పార్టీ డిమాండ్సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. రాజీవ్ గృహకల్ప నుండి డబల్ బెడ్ రూమ్స్,స్మశానవాటిక కి వెళ్లే రోడ్డు మరి ప్రమాదంగా మారింది అన్నారు.. ప్రజలు,పాఠశాల విద్యార్థులు ఆ రోడ్లపై నడుస్తుంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజీవ్ గృహకల్ప, డబల్బెడ్రమ్స్,స్మశానవాటిక మధ్యలో ఉన్న చెరువు నీళ్లు కిందికి వదలడం కోసం మున్సిపల్కార్పొరేషన్ అధికారులు రోడ్డు తవ్వి పెట్టారు, తవ్వి పెట్టిన రోడ్ ని పూర్తి స్థాయిలో నిర్మాణం చేయవలసిన అధికారులు ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు... రోడ్డు మార్గంలో నడిచి వెళుతుంటే రోడ్డు దగ్గర్ని కాలనీవాసులు చెత్తాచెదారం వెయ్యడం వల్ల చెత్త అంతా రోడ్డుపైకి రావడంతో ఈ వర్షానికి రోడ్డు మరీ ప్రమాదంగా మారింది అన్నారు. రాజీవ్ గృహకల్ప నుండి డబల్ బెడ్ రూమ్స్, స్మశానవాటిక కి వెళ్లే రహదారి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాము అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాలు వెంటనే అధికారులు పరిరక్షణ చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎన్ బాలపీరు, పి. స్వామి, పి.భాస్కర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండపాలకు పోలీసుల నిబంధనలు

- నిమజ్జనం ఊరేగింపుకు సూచనలు పాటించాలి
- చందానగర్ పోలీసుల పీస్ కమిటీ సమావేశం





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 19:** గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మియాపూర్ ఏసీపీ సిహెచ్.వై.శ్రీనివాస్ కుమార్ సూచించారు. వినాయక చవితి పండుగను భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకుంటూనే సురక్షిత వాతావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. చందానగర్ ఇన్స్పెక్టర్ ఎస్.విజయ్ ఆధ్వర్యంలో లింగంపల్లి ఆదర్శనగర్ లోని నిరూస బాంకెట్ హాలులో మంగళవారం గణేష్ మండప నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులు, జిహెచ్ఎంసి, విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

**మండపాల ఏర్పాటుకు సూచనలు:**

భక్తుల రద్దీ, గాలి, భారీ వర్షం వల్ల గణేష్ మండపాలు కూలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలి - లౌడ్ స్పీకర్లను రాజకీయ ప్రసంగాలు, రెచ్చగొట్టే నినాదాలకు ఉపయోగించరాదు.
- అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- ప్రతి మండపం వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలి.
- కనీసం ముగ్గురు వాలంటీర్లు పగలు, రాత్రి మండపం వద్ద ఉండాలి.
- భక్తుల క్యూలను నియంత్రించడానికి తగినంత మంది వాలంటీర్లను ఉంచాలి.
- ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే "డయల్ 100" లేదా సమీప పోలీస్ స్టేషనుకు సమాచారం ఇవ్వాలి.

**నిమజ్జనం ఊరేగింపుకు సూచనలు:**

- విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలు ముందుగా బయలుదేరి రాత్రి 10 గంటలలోపు నిమజ్జనం పూర్తి చేయాలి.
- ఊరేగింపులో డీజే మ్యూజిక్, లౌడ్ స్పీకర్లు వాడకూడదు.
- ఆయుధాలు, బాణసంచా, మండే పదార్థాలు ఊరేగింపులో అనుమతించబడవు.
- ఊరేగింపు వాహనాలు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ముందుగా దరఖాస్తులో ఇచ్చిన సమాచారం ప్రకారమే నిమజ్జనం చేయాలి.
- పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి.
- నిమజ్జనం రోజున ఏవైనా అవాంఛిత సంఘటన జరిగితే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

# వివేకానంద నగర్‌లో ప్రమాద స్థితిలో ఉన్న గడ్డర్: అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 19:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో వడ్డేపల్లి ఎంక్లేవ్ పక్కన మాధవరం నగర్ కాలనీకి వెళ్లే లింక్ రోడ్డుపై ఉన్న గడ్డర్‌ను ఆటో ఢీకొనడంతో వంగిపోయి ఎప్పుడైనా కూలిపోయే ప్రమాద పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు లు అధికారులు, ఏఈ నిఖిల్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా గడ్డర్ ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితి ఉందన్నారు. అందువల్ల ముందు జాగ్రత్త చర్యలుగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసి, గడ్డర్ మరమ్మతు పనులు అత్యవసరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం అని తెలిపారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు



తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.